

# పడవకు చేరీగ

వీరజ : ( కోపంగా ) ఛీ. ఎవరు నువ్వు? కాళ్ళు విడిచి పెట్టు. ఎందు కిలా వచ్చావు? దూరంగా ఉండు. ఎవరు రానిచ్చారు నిన్ను?

( ఏడుస్తున్న సవ్వడి. )

వీరజ : ( ఆగి ) ఎవరక్కడ? బాలూ!

రామి : ( దుఃఖంతో ) నేను రామిని, తల్లీ!

వీరజ : ( తిరస్కారంగా ) రామిట, రామి! రామి అంటే? ఫో, దూరంగా ఉండు. బాలూ!

( పరుగున వచ్చిన సవ్వడి )

బాలూ : అమ్మా!

వీరజ : ( గద్దిస్తూ ) ఎవరీ ఆడది? ఎంత [illegible]

ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక

ప్రకటన రేట్లు

కాజువల్: కాలం సెం.మీ 1కి రు. 7-50
కంట్రాక్టు: కాలం సె.మీ. 1కి రు. 6-80
(250 సెం. మీ.లు, ఆపైన)
(ప్రకటనకు కనీస స్థలం
(సిం. కాలం 5 సెం. మీ.లు)

అట్ట పేజీలు:

4 వ పేజీ - రెండు రంగులు

కాజువల్: ప్రకటన 1కి రు. 1,100/-
కంట్రాక్టు: ప్రకటన 1కి రు. 950/-
(కనీసం 6 ప్రకటనలు)

2 వ పేజీ, 3 వ పేజీ -
ఒక రంగు

కాజువల్: ప్రకటన 1కి రు. 700/-
కంట్రాక్టు: ప్రకటన 1కి రు. 600/-
(కనీసం 6 ప్రకటనలు)

కొలతలు:

కాలం వెడల్పు 5 సెం మీ.
కాలం నిడివి 23 సెం. మీ.
పేజీకి 3 కాలంలు

ఇతర వివరములకు దిగువవారికి వ్రాయండి:
అడ్వర్టయిజ్‌మెంట్ మేనేజర్,
ఆంధ్రప్రభ
సచిత్ర వారపత్రిక
ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్, మద్రాసు-2
1-8-66 నుంచి ప్రకటనలన్నిటిమీదను
10% సర్ఛార్జి విధింపబడును.

వచ్చింది? ఎవరు రానిచ్చారు లోపలికి? ఏం చేస్తున్నావు నువ్వు? నిద్రపోతున్నావా?

బాలా : (అనునయంగా) లేదు, చిన్నమ్మగారూ! ...

నీరజ : (కోపంగా) ఏమిటి లేదు! ఉండు, నాన్నతో చెబుతాను.

బాలా : (దీనంగా) కోపంచేసుకోకు, తల్లీ! చిన్నప్పటి నుంచి ఎత్తుకుని ఆడించాను — నా మీదా కోపం! మా నీరజమ్మ మహా మంచి తల్లి! . . .

నీరజ : (తగ్గి) చాలించు పొగడ్త. ఎవరీ మనిషి?

బాలా : (ఆశ్చర్యంగా) ఎవరూ? రామా?

నీరజ : రామి రామి అంటే ఎవరు? . . . ఎందుకు రానిచ్చావు లోపలికి?

బాలా : కారు తుడుస్తున్నాను, చిన్నమ్మా.

నీరజ : తుడుస్తుంటే? చూసుకోవద్దూ?

బాలా : ఈ తప్పు కాయమ్మా.

రామి : (ఏడుస్తూనే) నాదే తప్పు, అమ్మగోరూ! నానే లోనికొచ్చేశాను. అతడికేం తెలీదు.

నీరజ : ఎందుకొచ్చావ్? ముందు కాళ్లు విడిచిపెట్టు. దూరంగా ఉండు.

బాలా : (గద్దిస్తూ) ఏయ్, నిన్నే! వినపడ్డంలేదూ? దూరంగా ఉండు.

రామి : (ఇంకా దీనంగా ఏడుస్తూ) నాను ఇడిసి పెట్టను, తల్లీ! నాకు మాటిస్తేకాని ఇడిసి పెట్టలేనండమ్మగోరూ!

నీరజ : (విసుగ్గా) బాగానే ఉంది కథ. ఏమిటా మాట? నే నెందు కివ్వాలి?

రామి : (ప్రాధేయపడుతూ) నా మామని రచ్చిస్తానని మాటివ్వు, తల్లీ. మా అయ్య పేణం మీది కొచ్చింది. కాపాడు, తల్లీ!

నీరజ : (ఆశ్చర్యంగా) నీ మామని రక్షించాలా? మీ అయ్యకి ప్రాణం మీది కొచ్చిందా? బాగుంది వరస. ఇంతకీ నువ్వెవరివి? ఈ గొడవేమిటి?

రామి : (ఏడుస్తూనే) మామని పోలీసోళ్లు లాక్కుపోవారు, తల్లీ. రేపు కోరటులో సిచ్చ ఏస్తారంట. మా అయ్య పేణం మీది కొచ్చింది. సూసేవోళ్లు లేరు. దరమపెబువులు — అయ్యగోరితో సెప్పి నా మామని ఇడిపించు, తల్లీ. నీ కాళ్లకు మొక్కుతాను.

నీరజ : మొక్కుతూనే ఉన్నావుగా?

బాలా : అదికాదు, చిన్నమ్మ . . .

నీరజ : ఏది కాదు?

బాలా : అవే, చిన్నమ్మా— ఇప్పుడు జ్ఞాపకం వచ్చింది. ఈ రామి చిన్నప్పుడు మనింట్లో పనిచేసిన సోమాలు కూతురు. ఇంతప్పుడు నీతో ఆడుకునేది. అందుకే ఇంత చొరవచేసింది. లేకపోతే గుండె చెరువా లోపలికి రావడానికి?

నీరజ : సరేలే. చేసిన తప్పు కప్పెట్టుకోడానికి ఇప్పుడీ కథ చెప్పక్కర్లేదు. వినే ఓపిక లేదు నాకు. (ఆగి) నువ్వు పోయి పని చూసుకో. ఎవ్వర్నీ రానివ్వకు.

బాలా : అలాగే, చిన్నమ్మా!

అడుగులు క్రమంగా దూరమైన సవ్వడి.)

రామి : అమ్మగోరూ!

నీరజ : నువ్వొకర్తివి 'అమ్మగోరూ!' అంటూ. అసలు నీతోటే వచ్చింది ఈ గొడవంతా — టైము లేక నేను ఛస్తుంటే.

రామి : అలా అనకండమ్మగోరూ!

నీరజ : మరేమనాలి? చెప్పు మరి, నీ కథేమిటో!

(విరామం)

తాటాకులు లాగి కిందవేస్తున్న చప్పుడు. క్రరత చప్పుడు. కేకలు, రోదనలు — ఆడ, మగ గొంతులు. అదిలింపులు. బూట్ల టకటకలు. వాన్ కదిలి వెళ్ళుతున్న సవ్వడి.)

రాజయ్య : (భీకరంగా) ఆగండి. అడుగు ముందుకి పెడితే పేణాలు దక్కవు. జాగ్రత్త!

పోలీసు అధికారి జకరయ్య : (నచ్చచెబుతున్నట్లుగా) ఆవేశపడకు, రాజయ్యా! అడ్డు తప్పుకో. ఇదంతా మీ మేలుకొరకే.

రాజయ్య : (ఆవేశంతో) మేంట మేలు! ఎవురి మేలు? తండ్రి తాతల కాలంనుంచి ఉంటున్న ఇల్లు ఎవురో పడగొట్టడం మేలా? కూలినాలి సేసుకుని పొట్టపోసుకునే సోటునుంచి నాలుగు కోసుల దూరం పోయి కూడు లేక సావడం మేలా? అయ్యలాటోడు — అయ్యకన్న ఎక్కువోడు మామయ్య సావుబతుకుల్లో ఉంటే ఉదారంగా మందిచ్చే డాక్టర్ని ఇడుసుకుని దూరానికి పోయి మందు లేక సావడం ఎలా?

జకరయ్య : విను, రాజయ్యా.

రాజయ్య : ఇన్ను. కట్టపడి సేతులతో కట్టుకుని ఇన్నేళ్ళూ కాపరం సేసిన ఇల్లిడిసి దిక్కులేకుండా పోవడం మేలా? ఇది ఎవురికి మేలు? నే విన్ను. మిమ్మల్ని లోపల అడుగెట్ట నివ్వను.

జకరయ్య : (కఠినంగా) ఇదేలాగూ ఉండదు, రాజయ్యా. దూరంగా పోక తప్పదు. నా మాట విను.

రాజయ్య : (కోపంగా, దృఢనిశ్చయంతో) నే విన్ను. దూరంగా పోయి దిక్కులేకుండా సావడం కంటె ఇక్కడే ఇప్పుడె సావడం మేలు. లోపల అడుగుపెట్టినోణ్ణి సంపి నేను సత్తాను. ఊఁ కాసుకోండి!

జకరయ్య : (అనునయంగా) అక్రమంగా అస్తవ్యస్తంగా కట్టిన ఇలాంటి కొంపల్లో, మురికివాడల్లో ఉండడం మీకే మేలుకాదు, రాజయ్యా! ప్రభుత్వం మీకు మంచి చోటు ఇచ్చింది. ఇళ్ళు కట్టుకుందుకు సహాయం చేస్తోంది. ఇదంతా నిజంగా మీ మేలుకోసమే. కాదని చెడిపోకు. నా మాట విను. చెప్పినట్లు నడుచుకో. తొందరపడి అఘాయిత్యం చెయ్యకు. నీకే నష్టం. విను, రాజయ్యా!

రాజయ్య : (దృఢంగా) నే విన్ను.

రామి : (రాజయ్య గొంతుతో కలిపి) (కంగారుగా) వెనకనుంచి పోలీసోళ్ళు — సూసుకో, మామా!

(కొంత పెనగులాడిన సవ్వడి. రామి ఏడుపు. జేడీలు తగిలించిన శబ్దం.)

పాత్రలు:

రాఘవరావు — మాజిస్ట్రేట్
నీరజ — రాఘవరావు కుమార్తె
బాలూ — రాఘవరావు నౌకరు
రామి — రాఘవరావు దాసి కుమార్తె
రాజయ్య — రామి భర్త
డాక్టర్ వీరయ్య
పోలీస్ ఇన్స్పెక్టరు జకరయ్య

జకరయ్య : ( దీర్ఘంగా నిట్టూర్చి ) అయిపోయింది. రాజయ్యని వాన్‌లో ఎక్కించండి. డ్యూటీలో ఉన్న ప్రభుత్వ సేవకులను అటకాయించడం, కత్తితో మీదపడడానికి యత్నించడం పెద్ద నేరం. కఠినమైన శిక్ష తప్పదు. ఏం చేస్తాం? రాజయ్య కోరి ఈ మార్గాన్ని అనుసరించాడు, మరి.

( ఆగి ) త్రినాట్ టూ! చక్కటి ఒడుపు చూపి, రక్తపాతంలేకుండా రాజయ్యని పట్టుకున్నావు — పై అధికారులకు నిన్ను సిఫార్సు చేస్తాను.

( ఆగి ) ఊఁ కానివ్వండి పని.

( "మామో" అంటూ రామి విలపిస్తున్న శబ్దం క్రమంగా దూరమై, ఆమె స్వరంతో కలిసి, తిరిగి వక్రుతంలో వినిపిస్తుంది. )

రామి : ( ఏడుస్తూనే ) అదండమ్మగారూ. అయ్యగారితో చెప్పి పుణ్యం కట్టుకోండమ్మగారూ!

నీరజ : ఏం చెప్పమన్నావు, రామీ?

రామి : మామ జైల్లో ఉన్నాడు. మా అయ్య చావు బతుకుల్లో ఉన్నాడు. చేతిలో కాసిలేదు. ఇచ్చే వాళ్ళు లేరు. లోడ్సు వార పెట్టుకింద అయ్యా పెట్టుకోని ఉన్నాను. ( దీనంగా ) అక్కా — నా మామని ఇడిపించకపోతే మా అయ్య దక్కే ఉపాయం లేదు. నాకు సవుద్రమే దారి. అక్కే ఇడిపిచ్చమని అయ్యగారితో చెప్పి పుణ్యం కట్టుకో, తల్లీ.

నీరజ : ( జాలిగా ) ఇలాంటి విషయాల్లో నాన్న నా మాట వినరు, రామీ. అయినా . . .

రామి : తెలుసుంది, అమ్మా. దేవుడు నిన్ను సల్లగా సూడాలుతుంది.

( తెరపడు )

నీరజ : నాన్నా!

రాఘవరావు : మళ్లీ చెప్పక్కర్లేదు, నీరూ. అంతా విన్నాను.

నీరజ : వాళ్లకి ఏమైనా సాయం చెయ్యి, నాన్నా. పాపం, కష్టాల్లో ఉన్నారు.

రాఘవరావు: అలా అని నువ్వు అడుగనూ కూడదు. నేను చేయనూ రాదు. చట్టాన్ని ఉల్లంఘించే అధికారం, స్వాతంత్ర్యం నాకు లేవు.

## తూలికాభూషణ్

నేరం చేసినట్లు ఋజువైతే వాడికి శిక్ష విధించక తప్పదు.

నీరజ : అదేమిటి అల్లా అంటావు, నాన్నా! రాజయ్య స్వతహా నేరస్థుడు కాదు. ఉన్నదాన్ని కాపాడుకుందుకు తిరగబడ్డాడు. అంతేకదా? దానికి, ఇతర నేరాలకు తేడా లేదా?

రాఘవరావు : ఉండచ్చు. కాని చేతలు కనుపిస్తాయంటే అంతర్యంతో నిమిత్తం ఏమిటి? ఎంత వరకు? ఉద్దేశం ఏమైనా నేరం నేరమే.

నీరజ : పోనీ, నాన్నా, నేను నీతో వాదించలేను. మనిషిగా రాజయ్య పట్ల దయ చూపు.

రాఘవరావు : నేను న్యాయాధికారిని, నీరూ!

నీరజ : అయితేమాత్రం? మనిషిగా దయ చూపి, ఆ రాజయ్యని ఈ ఒక్కసారికి విడిచిపెట్టు, నాన్నా.

రాఘవరావు : విడిచిపెట్టలేను, తల్లీ. అది నావల్లకాదు.


నీరజ : ఎందుకని? ఈ ఊళ్లో ఇలాంటి కేసులన్నీ

నీరజ : ( స్వగతంగా ) అందుకా రామి కళ్లని పసుపు పారాణి చిహ్నాలు గోచరించాయి! పాపం, అప్పుడే ఎడబాటు!

( బిగ్గరగా ) మరి, నాన్నా . . .

రాఘవరావు : నాకు తెలుసు, తల్లీ, నీ ఆవేదన. నీ వివాహం అయి కూడా రోజులే కదా అయింది! . . . ( ఆగి ) కంట నీరు పెట్టుకోవద్దు. విచారించి ప్రయోజనం లేదు. మనం ధర్మాన్ని విసర్జించలేము. మానవత్వాన్ని విస్మరించలేము. అదే మన మనసుల్లో సంఘర్షణకి, వేదనకి మూలం.

నీరజ : న్యాయాధికారి — అందునా నా తండ్రి — అలా అంటే నేనేం చెప్పగలను? ప్రభుత్వం తలపెట్టిన మురికివాడల నిర్మూలన కార్యక్రమం పరమార్థం రాజయ్యకి తెలియదు. అర్థంకాదు. ప్రభుత్వ సహాయాన్ని అతడ




చిత్రం—ఎస్. వి. అంజన్‌బాబు (హైదరాబాదు)

పే ఉన్నారికే కదా వచ్చాయి?

రాఘవరావు : నువ్వన్నట్లు ఆ కేసు నా దగ్గరికే వచ్చింది. రాజయ్య మీద మోపిన నేరం గొప్పది. సాక్ష్యాధారాలు కూడా బలమైనవి ఉన్నాయి. కఠినమైన శిక్ష విధించక తప్పని స్థితి. పైగా, రాజయ్య తన నేరం అంగీకరిస్తున్నాడు.

( ఆగి ) పాపం! ఆ రామి నీతో చెప్పలేకపోయింది— రాజయ్యకి, రామికి పెళ్లి అయికూడా రోజులే అయింది. ఇంకా పెళ్లి ముచ్చట కూడా తీరలేదు వాళ్లకి.

( విచారంగా ) చేసే పని మంచిదే అయినా ఎవరి మేలు ఉద్దేశించి చేస్తున్నామో వాళ్లకి అర్థం అయ్యేటట్లు చేసి వాళ్ల సహకారం పొందితే తప్ప మంచి పనులకు కూడా ఇలాంటి అనర్థాలు తప్పవు, మరి!

అపేక్షించడు. స్వతంత్రంగా బతకాలని రాజయ్య కోరిక. ప్రభుత్వ సేవకులు దానికి అడ్డు వచ్చారు. ఎదిరి తిరగబడ్డాడు — సాహసికుడు. కాని, నేరస్థుడు కాడు నిజానికి. అంతేకదూ, నాన్నా? అలాంటప్పుడు విడిచిపెట్టి అతని కుటుంబానికి ఎందుకు సాయంచెయ్యకూడదు?

రాఘవరావు : ( విచారంగా ) అంతా విని మళ్లీ మొదటికి వచ్చావు, నీరూ. నువ్వన్నది నిజమే. ఏమైనా చట్టం దృష్ట్యా అతడు చేసినది నేరం.

నీరజ : అయితే?

రాఘవరావు : ఋజువైతే — ఋజువవుతుంది కూడా; అందుకు తగ్గ సాక్ష్యాధారాలు ఉన్నాయి — అతనికి శిక్ష విధించక తప్పదు.

నీరజ: చట్టం మనుషులు చేసినది కాదా? గుడ్డిదా?

రాఘవరావు : మనుషులు చేసిందే. గుడ్డిది కాదు. కాని,



వసంత శోభ

చిత్రం—బి. ఎస్. స్వామి (శ్రీకాకుళం)

చట్టానికి హృదయం లేదు. దాన్ని అమలు పరచడం నావంతు. అంతేకాని దాన్ని మార్చే అధికారమూ, శక్తీ నాకు లేవు.

**నీరజ :** ( కోపంగా ) అలాంటి ఉద్యోగం నీ కెందుకు, నాన్నా? విడిచిపెట్టేయి.

**రాఘవరావు :** ( వివారంగా ) అలా విడిచిపెట్టడం పిరికితనం అవుతుందమ్మా. పైగా, అది స్వార్థానికి తార్కాణం. అలా అయితే మనిషి మనుగడకే అర్థంలేకుండాపోతుంది. సమాజం చట్ట ధర్మాన్ని ఆశ్రయించడం అవశ్యం. వ్యక్తికి కష్టనష్టాలు సంభవించినా సమాజం శ్రేయస్సుకోరి వాటిని పట్టించుకోకూడదు. చట్ట ధర్మాన్ని వ్యక్తిగతమైన దృష్టితో కాక సమాజం కోసం నిష్పక్షికంగా నిర్లిప్తంగా అమలు పరిచేవారు కూడా ఉండి తీరాలి. అలాంటివారు సమాజ సేవకులు. వా రా ధర్మాన్ని విడవడం న్యాయమూ కాదు.

నీరజ : ఇంతకీ . . .

రాఘవరావు : ( నిదానంగా ) తప్పుచేస్తే రాజయ్యని విడవలేను. విడవను. విడిచి రామికి సాయం చేయలేను. కేవలం నా విధి మాత్రం నిర్వహిస్తాను.

నీరజ : ఆఖరికి నాకోసమైనా . . . ?

రాఘవరావు : అవును, తల్లీ!

నీరజ : అంతేనా?

**రాఘవరావు :** ఒక్కటి . . . అవసరమైతే రామికి డబ్బిచ్చి ఈ కష్టకాలంలో ఆదుకోగలను. తోడి మనిషిగా అది నా కర్తవ్యం.

నీరజ : హుఁ డబ్బు . . .

( విరామం )

రామి : హుఁ డబ్బు . . . నాకు డబ్బు వద్దు, తల్లీ. నా మామ కావాలి. ఆడుంటే ఆడే అన్నీ సూసుకుంటాడు. ఆడేకనక లేకపోతే . . . నా కేదీ ఒద్దు.

( ఆగి ) గొప్పింటోళ్లంతా ఇంతే. డబ్బోసి అన్నీ మాయసేద్దా మనుకుంటారు. మీరూ అంతేనా, అమ్మా? !

నీరజ : ( దీనంగా ) ఏమ్మేం చెయ్యమంటావు, రామీ!

రామి : నేనేం చెబుతాను! మీరేమీ సెయ్యక్కర్లేదు. సల్లగుండండి . . . మీ వొరస సూస్తే నా కేటో కడుపులో చెయ్యెట్టి కలిపినట్టుందాది. మామ . . . మామ లేకపోతే. . . ఏటౌద్దో ఏంటో! అయ్య . . . ఏమౌతాడో. . . అయ్య!

( "అయ్య, అయ్య" అని కేకలువేస్తూ వేగంగా దూరమైన శబ్దం. )

**నీరజ :** ( విషాదంగా ) అయ్య . . . పాపం, నాలాగే తల్లిలేని పిల్ల. అయినా ఆడపిల్లకి తండ్రి మీద మమకారం అధికం. పాపం, ఏమౌతుందో వాళ్ల అయ్యకి . . .

( ఆగి ) నాన్నే కనక అలాంటి స్థితిలో ఉంటే . . . భరించగలనా? అమ్మో! నాన్న . . .

( విషాదస్వరం )

( వేగంగా వచ్చే కారు చెట్టుని ఢీకొన్న శబ్దం )

నీరజ : ( కాతర స్వరంతో, ఆవేదనతో ) నాన్నా . . . నాన్నా . . . పలకవేం, నాన్నా? . . . ఏమైంది, నాన్నా, నీకు? . . . మాట్లాడు, నాన్నా . . . అయ్యో! ఏమిటిలా అయిపోయింది? ఇప్పుడు ఎవరు దిక్కు? ఇదో అడివి . . .

( ఆగి )

అదిగో, ఎవరో, ఇటు వస్తున్నారు . . రామిలా ఉందే? అవును, రామే. అదృష్టం . . . రామీ . . . రామీ!

రామి : ( దగ్గర అవుతున్నట్లుగా ) ఎవురా పిలిసేది? ఎవురు?

నీరజ : రామీ, నేను. నీరజని. మా కారు చూశావూ... ఈ చెట్టును ఢీకొంది. మా నాన్న మాట్లాడడం లేదు. స్మృతి పోయినట్లుంది. . .

రామి : ( అవహేళనగా ) మీ కేంటండి సెబుతులు!

నీరజ : ( దుఃఖిస్తూ ) అలా అనకు, రామీ. నాన్నకి దెబ్బ తగిలినట్లు లేదు. కాని మాటా మంతీ లేదు. నా కేమిటో భయంగా ఉంది. ఎవరైనా ఉంటే పంపి డాక్టర్ని పిలిపించు, రామీ. నా తండ్రిని కాపాడు, రామీ! నీకు పుణ్యం ఉంటుంది. నీ కాళ్లు పట్టుకుంటాను, రామీ. అలా చూస్తూ ఊరుకోకు.

రామి : ( నిదానంగా ) మా అయ్య ఆ మర్నాడు రేత్రి — నా మామని అయ్యగోరు జైలుకి అంపించిన రేత్రి — సచ్చిండు. మా అయ్య సచ్చిండు — తెలుసా, అమ్మాయిగోరూ?

నీరజ ( బిగ్గరగా ) చచ్చాను బాబోయ్! ఏమిటి దిక్కు

నాన్నోయ్ . . . నాన్నా . . . రామీ, మా నాన్నని కాపాడు . . . నన్ను రక్షించు, రామీ!

రామి : ( నవ్వి ) డబ్బు పారేయండమ్మగోరూ! అన్నీ అయే సరుదుకుంటాయి!

నీరజ : రామీ, నీ మొగుడెక్కడ? . . . రాజయ్యా . . . రాజయ్యా!

( పరుగున వచ్చిన సవ్వడి )

రాజయ్య : ( వగరుస్తూ ) ఎవరిదీ కారు? ఏమైంది? . . . ఎవరీ అమ్మాయిగోరు? . . . కారులో ఎవరు? ( ఆగి ) అయ్యో, పాపం — మేజిస్ట్రేటు రాఘవరావుగారా! ఏమైంది? రామే, ఈ అమ్మాయిగో రెవరు?

రామి : ఆరే నిన్ను జెయిల్లో పెట్టించినోరి కూతురు, నీరజమ్మ. ఆరి కిప్పుడు మాట లేదు. ఆరి మూలంగానే మా అయ్య సచ్చిండు . . . ఆరి కిప్పుడు . . .

నీరజ : నాన్నా, నాన్నా, మాట్లాడు, నాన్నా!

రామి : పెమాదంగా ఉందట. నన్ను సాయం సెయ్యమంటున్నారు నీరజమ్మగోరు . . . ఆ రోజు ...

నీరజ : నాన్నా, పలుకు, నాన్నా . . .

రామి : నిన్నిడిసి పెట్టమని కాళ్ళట్టుకుంటే ఆరు డబ్బులిత్తామన్నారు . . . దరమ పెబువులు ... మర్నాడు రేత్రే మా అయ్య సచ్చిండు.... . . . ఓరయ్యో! ( ఏడుపు ).

నీరజ : నాన్నా . . .

రాజయ్య : ( ఓదార్పుగా ) ఊరుకోండమ్మాయిగోరూ, బెంబేలు పడకండి. . . ఆరె! రామే, పాపం, అమ్మాయిగోరికి మూర్ఛొచ్చేసింది. నీ ఒళ్ళో పడుకోబెట్టుకో . . . ఇసురుతా ఉండు. . . నానెళ్ళి నీరట్టు కొత్తాను,

( పరుగున పోయిన సవ్వడి )

రామి : అమ్మాయిగోరూ, అమ్మాయిగోరూ! స్పృహ తప్పిపోనాది. అయ్యగోరు అలా. అమ్మాయిగోరు ఇలా . . . ఎప్పుడు సేసిన పాపం ఆరికే. . . మా అయ్యని సంపాదియసగోరు . . .

రాజయ్య : ( పరుగున వస్తూ ) రామే, అమ్మాయిగోరి ముఖాన ఈ నీళ్ళు చల్లు.

రామి : మా అయ్య . . .

రాజయ్య : నీ మాట విన్నానే, రామీ. ఊరుకోయే. ఆ రోజు . . . సిచ్చ ఏసేటప్పుడు ఈ అయ్యగోరు సెప్పిన మాటలు నా కెప్పటికీ గేపకవే!


( ఆగి ) నువ్వు నా బిడ్డ లాటోడివి. అయితే కత్తి నూరెట్టావు. సిచ్చ తప్పదు. ఇదంతా పరీచ్చ. నువ్వు మంచోడివి. ముందు బాగుపడతావు. బాగా బతుకుతావన్నారే అయ్యగోరు.

ఆర్ని నా పేణం ఒడ్డి డాట్టరుకాడికి జేరేత్తాను. అమ్మాయిగోర్ని జాగ్రత్తగా సూస్కోయే, రామీ. బయపడొద్దని సెప్పు . . .

( స్వగతంలా )

ఒచ్చిందేదిలా ఉంది తల్లీ. ఆపదొచ్చింది. ఆరికి నేను బిడ్డనైతే ఈ యమ్మ నాకు సెల్లెలౌతాది.

( బరువు మోసుకుని పరుగుతీసిన శబ్దం )




చిత్రం — పులిచెర్ల సాంబశివరావు (గుంటూరు-?)

నీరజ : మా నాన్నని కాపాడు, రాజయ్యా. చచ్చి నీ కడుపున పుడతాను.

రామి : పాపం, అమ్మాయిగోరికి ఇంకా స్పృహ రాలేదు. గొణుక్కుంటున్నారు . . . ( లాలనయంగా ) పరవాలేదు, అమ్మాయిగోరూ, బయపడకండి. అయ్యగోర్ని మామ డాట్టరి దగ్గిరికి తీసుక పోయిండు.

( నేపథ్యంలో విషాద సంగీతం ).

( కారు దగ్గరై, తలుపు తెరిచిన సవ్వడి. )

రాజయ్య : ఇదుగో సిన్నమ్మాయిగోరూ, డాక్టరు ఈరయ్య గోరు.

నీరజ : ( కంఠం ఉబ్బుస్తున్నా, హీనస్వరంతో ) నాన్న... నాన్నా . . .

డాక్టర్ వీరయ్య : మీరేనా ఆయన కుమార్తె? ధైర్యం తెచ్చుకోండి.

( ఆగి ) ఈ రాజయ్య ఎలా భరించాడో అంత భారాన్ని! ఎంత వేగం చూపాడో!

ఈ ప్రాంతంలోనే ఒక అర్జెంటు కేసు ఉండి వస్తూ మనిషిని మోసుకుపోతున్న ఈ మనిషిని చూసి కుతూహలంతో అనుమానంతో కారు ఆపి, మీ తండ్రిగారిని పరీక్షించాను. చేయవలసిందంతా చేశాను . . . మీ నాన్నగారికి దెబ్బ తగలలేదు . . .

నీరజ : మా నాన్న ఎక్కడ? ఎలా ఉన్నారు, డాక్టరుగారూ?

డాక్టర్ వీరయ్య : నా కారులో ఉన్నారమ్మా.

నీరజ : ఇదేమిటి, ఇలా ఉన్నావు, నాన్నా? . . . నాన్నోయ్! . . . డాక్టర్. . . డాక్టర్ . . .

డాక్టర్ వీరయ్య : ఆయనకి దెబ్బ తగలలేదమ్మా. కాని ఆ షాక్‌కి బలహీనమైన గుండె ఆగిపోయింది.

రాజయ్య ప్రాణం ఒడ్డి పరుగుతీసినా కాలయాపన జరిగింది. పరిస్థితి మన చేయిదాటిపోయింది. అక్కడికీ చేయవలసిందంతా చేశాను.

( విచారంగా ) అయామ్ సారీ. ఆయన మన చేతుల్లోంచి దాటిపోయారు. మీరు ధైర్యంగా ఉండాలి. నేను చేయగలిగిన సాయం అంతా చేస్తాను.

నీరజ : ( దుఃఖిస్తూ ) నాన్నా . . . నన్ను దిక్కులేని దాన్ని చేసి పోయావా, నాన్నా . . . నాన్నా . . .

రాజయ్య : ( నిదానంగా ) ఇది అమ్మాయిగోరికి పరీచ్చ. డాట్టరుగోరూ, అమ్మాయిగోరికి ఇంక ఎవరి సాయమూ అక్కర్లేదు. ఆవిని నేసూసుకుంటాను.

రామి : ( ఉత్సాహంతో ) ఊరుకోండమ్మాయిగోరూ! నేనుం, ఎంత కష్టం వచ్చింది మీకు! రా, తల్లీ, రా! మా అయ్య సచ్చిపోయిన కష్టం దిగమింగినాను. ఏడవకమ్మా. ఏడిసి ఏం లాభంలేదు, తల్లీ.

రాజయ్య : ఏడవకు, సెల్లీ.

డాక్టర్ వీరయ్య : ( లోగొంతులో ) ఎక్కడి దీ అనుబంధం! ఎక్కడి ఈ మమతలు! ఎంత చిత్రమైన దీ జీవన్నాటకం! డాక్టర్నయిన నాకే ఇది హృదయ విదారకంగా ఉంది.

( ఆగి ) అంతస్తులను అధిగమించేది, అందరినీ ఏకంచేసేది, మానవత్వాన్ని జాగృతంచేసేది, హృదయాన్ని పునీతం చేసేది విషాదం.

మృత్యోర్మా అమృతం గమయ! ★